

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





బుధవారం, జూలై 15, 2026 | పేజీలు : 7


# ప్రతి పేద అర్హునికి ఇందిరమ్మ గృహాల్లో స్థానం

- ఐతోల్ గ్రామంలో ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ప్రత్యేక అధికారి షఫియుల్లా, విస్తృత పర్యటన
-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ పథకాల పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు
- మహిళా సంఘాల ఆర్థిక సాధికారతే గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి బి. షఫియుల్లా



నాగర్ కర్నూల్ జులై 14
( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో మంగళవారం జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫియుల్లా, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్‌తో కలిసి, గ్రామంలో పర్యటించి గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా



# వత్తు గుండ్ల పాఠశాల వంట ఏజెన్సీని రద్దు చేసిన కలెక్టర్

## ఆ పాఠశాల హెచ్ఎంకు షోకాజ్ నోటీసు జారీ



నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం వత్తు గుండ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీని జిల్లా కలెక్టర్ ప్రియాంక రద్దు ( సస్పెషన్) చేశారు. మంగళ వారం వత్తు గుండ్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీకి వెళ్లిన కలెక్టర్ అక్కడ విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు చేస్తున్న భోజనంలో అన్నంతో పాటు నీళ్ళ చారు ఉండటం గమనించిన కలెక్టర్ ఆ పాఠశాల ఉపాధ్యాయుడు, వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం మెనూ లో వెజిటబుల్ కర్రీ, సాంబార్ ఉందని, కానీ విద్యార్థులకు కేవలం ( నీళ్ల శాతమే ఎక్కువగా ఉన్న) చారు ను వడ్డించడం ఏమిటని వంట ఏజెన్సీ నిర్వాహకులను నిలదీశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించకుండా,

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన



# అధికారుల నిర్లక్ష్యానికి మరో ఇద్దరి బలి

-మేడికొండ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
-ప్రమాదకరంగా మారిన రహదారి --షిఫ్ట్ కారు బోల్తా; ఇద్దరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 14: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా,మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మంత్రాలయం నుంచి గద్వాల వైపు వస్తున్న



### ప్రతి పేద అర్హునికి ఇందిరమ్మ

# గృహాల్లో స్థానం

అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, గ్రామ నర్సరీ, మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం, మహిళా సంఘాల స్నేహ గ్రూపు కార్యకలాపాలను పరిశీలించి లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

ముందుగా గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన షఫియుల్లా, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వం నుంచి అందుతున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి లభ్యత వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి లబ్ధిదారు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆటంకాలు వచ్చినా అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఢ కమిషనర్ షఫియుల్లా మాట్లాడుతూ...., రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తోందన్నారు.ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కేవలం ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం, సంరక్షణ, నిర్వహణ తీరును పరిశీలించారు. మొక్కలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతూ గ్రామాలను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా మాత్రమే కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలు తయారు చేస్తున్న యూనిఫారాల నాణ్యత, కుట్టు విధానం, పనుల నిర్వహణ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిశీలించి మహిళలను అభినందించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫారాల తయారీ వంటి కార్యక్రమాలు మహిళలకు స్థిరమైన ఆదాయ వనరుగా మారాలని ఆకాంక్షించారు.రోజుకు ఎన్ని ఏకరూప దుస్తువులు కుడుతున్నారని మహిళా సంఘాలతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సకాలంలో అందజేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం మహిళా సంఘాల స్నేహ గ్రూప్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మహిళలు చేపడుతున్న ఉపాధి కార్యక్రమాలు, పొదుపు అలవాట్లు, బ్యాంకు రుణాల వినియోగం, స్వయం ఉపాధి అవకాశాలు, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై చర్చించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు చిన్న చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ముందుకు రావాలని ప్రోత్సహించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిలో విజయాలు సాధించాలని అయన సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పేదల సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను కార్యాలయాల్లో కాకుండా గ్రామాల్లోకి వెళ్లి తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించే విధానాన్ని అధికారులు అలవర్చుకోవాలని అయన సూచించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మహిళా సంఘాల బలోపేతం, హరితహారం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులు వినిపించిన సమస్యలను నమోదు చేసుకొని త్వరితగతిన..పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, హౌసింగ్ పిడి గోపాల్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, మండల స్థాయి అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## వత్తు గుండ్ల పాఠశాల వంట ఏజెన్సీని రద్దు చేసిన కలెక్టర్

భోజనాన్ని రుచి చూడకుండా సంబంధిత ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని, విద్యార్థులకు ఎలా వడ్డింప చేశారని ప్రశ్నించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్ ఆ పాఠశాల వంట ఏజెన్సీ ని (సస్పెన్షన్) రద్దు చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల హెచ్ ఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీ ఈ ఓ గోవింద రాజులు ను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ ఆ గ్రామంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాలు పూరించే ప్రక్రియను పరిశీలించి, నాలుగు రోజులలో గ్రామంలోని ఓటర్ల అందరితో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాయిబాబా, తహసిల్దార్ తిరుపతయ్య, బీ ఎల్ వో, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# "గో గ్రీన్ గణేష్" ప్రచారానికి శ్రీకారం

### సహజ మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: ఎ. సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి బ్యూరో): రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజ మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ మంగళవారం మహబూబ్‌నగర్‌లోని చైతన్య పాఠశాలలో "గో గ్రీన్ గణేష్" జిల్లా వ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది కొత్త కార్యక్రమం కాదని, గత పదేళ్లుగా నిరంతరంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టు ప్రాంగణాలు, కాలనీల్లో సహజ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్రజల్లో పర్యావరణ చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు.

కేవలం మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ద్వారా శాశ్వత మార్పు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల చెరువులు, నదులు, జలచరాలు, పర్యావరణానికి కలిగే నష్టాన్ని విద్యార్థులకు వివరించడం అత్యంత అవసరమని చెప్పారు.

"పిల్లలే మార్పుకు రాయబారులు. వారిలో పర్యావరణ స్పృహ పెంచితే భావితరాలకు స్వచ్ఛమైన, హరిత సమాజాన్ని అందించగలం" అని సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 60 రోజుల పాటు ఈ ప్రచార కార్యక్రమాన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సులు, పరస్పర చర్చలు, ప్రచార పత్రాల పంపిణీ ద్వారా పర్యావరణహిత వినాయక చవితి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు.వినాయక చవితిని భక్తి, విశ్వాసం, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకుంటూనే ప్రకృతిని కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. సహజ మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి, చెరువులు, నదులను కాలుష్యానికి గురి కాకుండా కాపాడాలని కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పర్యావరణ ప్రేమికులు, యువజన సంఘాలు, గణేష్ ఉత్సవ కమిటీలు, ప్రతి పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, చందు యాదవ్, రాకేష్ శెట్టి, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన

మహబూబ్‌నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి బ్యూరో): దివిటిపల్లి సమీపంలోని అమర రాజా అడ్వాన్స్ సెల్ టెక్నాలజీస్‌లో నూతనంగా నిర్మించిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్‌ను బుధవారం (జూలై 15) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం పరిశ్రమ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులతో సమావేశమైన కలెక్టర్ హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, సభా వేదిక (డయాస్), సీటింగ్, వీఐపీ రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా, శాఖల మధ్య సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా అధికారులు, అమర రాజా కంపెనీ ప్రతినిధులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్డీఓ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అమర రాజా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి మరో ఇద్దరి బలి

షిఫ్ట్ కారు రోడ్డు బాగా లేకపోవడంతో అదుపుతప్పి బోల్తా పడడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.ప్రాథమిక సమాచారం ప్రకారం,మృతి చెందిన వారు గద్వాల ప్రాంతానికి చెందిన శివ మరియు రంగగా గుర్తించారు. గాయపడిన ముగ్గురిని స్థానికులు,పోలీసులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.స్థానికులు మాత్రం ఈ ప్రమాదానికి రహదారి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు.రోడ్డపై గుంతలు,సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, ప్రమాదకర ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాయకులుఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ప్రమాదానికి గల అసలు కారణాలను వెలికితీయడంతో పాటు రహదారి భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర

**-స్కాలర్షిప్ రివర్స్మెంట్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు అది విద్యార్థుల హక్కు**

**- ఎబివిపి నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ శాంతన్**

**నాగర్ కర్నూల్ జులై 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి నాగర్ కర్నూల్ జిల్లా పట్టణంలో ఉన్న కళాశాలలు మంగళవారం బంద్ చేసి శ్రీపురం చౌరస్తాలో రోడ్డుపై బుక్కులు తెరుచుకుని ధర్నా ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శాంతన్ మాట్లాడుతూ...రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి..చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకుగురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మల్లేష్, జీవన్, మార్కండేయ, భరత్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రకు వెళ్తున్న జర్నలిస్టు షేఖ్ ఫరీద్ అహ్మద్ కు ఘన సన్మానం

**-ఉమ్రా యాత్రలో నాగర్ కర్నూల్ సంక్షేమం కోసం ప్రార్థించాలి**

**-షేక్ ఫరీద్ అహ్మద్ ను సన్మానించిన ఎంజేఏ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు**



**నగర్ కర్నూల్ : జులై 14 (ప్రజా జ్యోతి)**

ముస్లింల పవిత్ర యాత్ర ఉమ్రా కు వెళ్తున్న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఉర్దూ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్,జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు అల్-హాజ్ షేఖ్ ఫరీద్ అహ్మద్ ను మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని మహఫుజ్ బిన్ మహఫుజ్ మస్జీద్ లో ఘనంగా సన్మానించారు. ఉమ్రా యాత్రకు వెళుతున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ముస్లిం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా,ఫోటో ఫోటో,వీడియో జర్నలిస్టులు,డెస్క్ జర్నలిస్టులు ఘనంగా శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పవిత్ర ఉమ్రా యాత్రకు మక్కా,మదీనాలకు వెళు తున్నందునదేశంలో,రాష్ట్రంలో ప్రధానంగా నాగర్ కర్నూల్ జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటల తో సుభిక్షంగా ఉండాలని,అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రార్థించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉర్దూ దినపత్రికల సంఘం బాధ్యులు షేఖ్యాఖుబ్ బావజీర్,సీనియర్ జర్నలిస్టులు అహ్మదుల్లా ఖాన్,మహమ్మద్ సాజిద్,అబ్దుల్ హమీద్ ఖాన్,మహమ్మద్ జాకీర్,సయ్యద్ రబ్బాని ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అనంతరం షేఖ్ ఫరీద్ అహ్మద్ ను జర్నలిస్టులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మహమ్మద్ సాదిక్,అబ్దుల్ రహీం,మహమ్మద్ రియాజ్,మహమ్మద్ వసీమ్,మహ్మద్ సమీర్,మహమ్మద్,మహమ్మద్ నూరుల్ హఖ్,హాఫీజ్ మొహమ్మద్ ఓవైస్,డెస్క్ జర్నలిస్ట్ మహమ్మద్ అఫ్రోజ్,మాహమూద్ పాల్గొన్నారు. అనంతరంమీలాద్ కమిటీ మరియు వక్ఫ్ కాంప్లెక్స్ టేనెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫరీద్ అహ్మద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు నాసర్ మోహియొద్దీన్,మీలాద్ మామిటి అధ్యక్షుడు షేఖ్ యాఖుబ్ బావజీర్,సభ్యులు మహమ్మద్ ఇబ్రహీం,మహ్మద్ సాదిఖ్ పాషా,మున్సిపల్ కౌన్సిలర్ నిజామొద్దీన,టేనెంట్స్ అసోసియేషన్ బాధ్యులు మహమ్మద్ అలీం,సయ్యద్ అహ్మద్ పాటు ముస్లిం సంఘాల బాధ్యులు, పాల్గొన్నారు.



# గుండుమాల్ గ్రామంలో పదేళ్లుగా అధికారుల నిర్లక్ష్యం

**-కార్యాలయ తప్పుడు రికార్డులు**

**- కుటుంబం జీవనోపాధి కోల్పోతున్నట్టు ఆవేదన**

**నారాయణపేట ప్రతినిధి జులై,14 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా గుండుమాల్ గ్రామం శివారులో సర్వే నెం.68 (డాక్యుమెంట్ నెం.32/1973)లోని భూమి విషయంలో జిల్లా కార్యాలయ సంఖ్యాబద్ధ నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం గత పదేళ్లుగా తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆ భూమిని 1973లో డాక్యుమెంటరీ రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసి అప్పటినుండి కుటుంబం అక్కడి రైతు జీవనోపాధిని కొనసాగించడం జరిగింది.

ఆశక్తుల వివరాల ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా రికార్డులలో అనధికారిక ఎంట్రీలు చేర్పించి ఇతరుల పేర్లు జత చేయబడినట్లు ఉంటుంది. ఎం.ఎం.ఆర్.ఓ (ఎమ్మార్వో) కార్యాలయం సర్వే చేయించి సుమారు 5 ఎకరా 17 గుంటలుగా గుర్తించిన పంచనామా, సర్వే నివేదిక లభించినప్పటికీ సంబంధిత అధికారి భాస్కర్ పదవీ అధికారి సూచనల మేరకు రిపోర్టు సమర్పించకపోవడం వల్ల సమస్య స్థిరపడటం లేదు.

ఫలితంగా, రికార్డులో ఉన్న కొంతమంది వ్యక్తులకు నోటీసులు ఇవ్వబడ్డాయి; అయినప్పటికీ ఏడాదులుగా సంఘ పరిస్థితి పరిష్కారానికి తరలలేదు. భూమి వద్ద స్థానికులు గుర్తించిన మోకాలు పరిశీలించినప్పుడు, కొంతమంది వారు అసలు సరియైన హక్కుదారులు కాదని కనబించింది. ఆ పరిస్థితి గురించి ఎమ్మెల్యే, కలెక్టర్, మండల స్థాయిలో సమస్యకు పరిష్కారం కోరినప్పటికీ ఇప్పటి వరకు తగిన చర్యలేమీ తీసుకోలేదు అని బాధితులు ఆరోపిస్తున్నారు.



భూమి హక్కుదారులు తెలిపారు---

"బుచ్చును రద్దు చేయాలని, మా డాక్యుమెంట్ల ఆధారంగా మా స్థిర హక్కులను పునరుద్ధరించి మాకు వెంటనే నివాస-, వ్యవసాయ హక్కులను కల్పించాలి. లేకపోతే మన జీవనోపాధి చతికీలు వర్తిస్తాయి" అని. వారు మరియు వారి కుటుంబ సభ్యులు మానసిక ఒత్తిడికి గురై తీవ్ర ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు.

స్థానిక అధికారుల వివరాల ప్రకారం, కేసు పరిశీలనలో ఉన్నదే మరియు అవసరమైన సర్వేలు, దర్యాప్తు పూర్తి చేసి తగిన నిర్ణయం తీసుకోబడనుందని అధికారులు పేర్కొన్నారు. అయితే బాధితులు అధికారుల స్పందనలోనూ నిర్లక్ష్యంలోనే ఉందామని, తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్కి మళ్లీ ఫిర్యాదు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పరిస్థితిని బట్టే స్థానిక నాయకులు మరియు హక్కుదారులను సమీకరించగల స్వతంత్ర దర్యాప్తు కమిటీ నియమించాలంటూ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబం భద్రత కోసం ప్రభుత్వం వెంటనే యాంటీఎలాకేషన్లు ఆపి, డాక్యుమెంటరీ ఆధారాలతో వారి హక్కులను నిర్ధారించాలని కోరుతున్నారు.

# పెట్టుబడి దారి సమాజాన్ని మార్చాలి

**నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి)**

నేడు కొనసాగుతున్న పెట్టుబడి దారి సమాజాన్ని మార్చాలని సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని సిపిఐ( ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎస్ఎల్ పద్మ పిలుపునిచ్చారు. సోమవారం నారాయణ పేట భగత్ సింగ్ భవన్లో జరిగిన మాస్ లైన్ పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు హాజరై ' "మార్క్సిస్ట్ రాజకీయ అర్థశాస్త్రం"' అనే అంశాన్ని బోధించారు. ఈ క్లాసులో భాగంగా నేడు బోధిస్తు, కొనసాగుతున్నటువంటి ఆర్థిక శాస్త్ర సూత్రాలు పెట్టుబడిదారి సమాజం కోసం పనిచేస్తున్నాయనీ, అలా కాకుండా శ్రామిక వర్గం , మనుషులంతా సమానంగా ఉండే వ్యవస్థ కోసం పనిచేసే మార్క్సిస్టు అర్థశాస్త్రాన్ని తీసుకురావాలని అందుకోసం ప్రతి వ్యక్తి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారులు నేడు ప్రకృతి సహజ సిద్ధంగా దొరికే భూమి, నీరు, గాలి ఇలాంటి అన్నింటిపై పట్టు సాధించి వాటిని సరుకుగా మార్చి స్వలాభం కోసం అమ్ముతున్నారు. ఇదే సరిఅయిన పద్ధతని చెపుతా, కార్మికుల శ్రమను దోచి కుబేరులుగా ఎదుగుతున్నారు. కానీ ఇరవై నాలుగు గంటలు శ్రమ చేసే కార్మికులకు అరకొర వేతనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. శ్రమని దోచుకోవడమే హక్కు భావిస్తు ప్రశ్నించిన వారిపై నిర్భంధం విడిస్తున్నారు. ఇది ముమ్మాటికి తప్పని శ్రామికుల శ్రమపై పెట్టుబడిదారులు ప్రపంచ కుబేరులుగా ఎదుగుతున్నారని అన్నారు. వారి సంపాదనంత కార్మికుల శ్రమినని దానిని మనం మర్చిపోరాదని అన్నారు. కావున మనం ఆ సంపదను ఆక్రమించుకోవడానికి ప్రజలను నిరంతరం చైతన్యవంతం చేస్తూ పెద్ద పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఇచ్చారు.

ప్రారంభోపన్యాసం ఈ క్లాసులను పార్టీ సీనియర్ నాయకులు టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ ప్రారంభిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ చైతన్యవంతం కావాలనీ, నేడు మతాన్ని దేవుడిని ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చిన బిజెపి అదే దేవుడి హుండిని కొల్లగొడుతున్నది. దేశ సంపదను, ఆర్థిక వనరులను ప్రభుత్వ సంస్థలను ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడుదారులకు కట్టబెడుతూ, ప్రజలకు నిత్యాసర సరుకులు, పరితమైన ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నది దీనిని మనం అర్థం చేసుకొని నిత్యం ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమ సమాజం కోసం పోరాడాలన్నారు. ఈ క్లాసులలో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం. కృష్ణ, నారాయణ పేట్ జిల్లా కార్యదర్శి బి.రాము, జిల్లా నాయకులు సలీం , కె.కాశీనాథ్, బోయిన్ పల్లి రాము, యాదగిరి , రామకృష్ణ, బి. నర్సింహా, కొండా నరసింహులు, చెన్నారెడ్డి , భగవంతు తదితరులు పాల్గొన్నారు. క్లాసులకు ముందు పార్టీ జండాను పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము ఆవిష్కరణ చేశారు.



# పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**వెల్దండలో పోలీస్ శిక్షణ శిబిరం విజయవంతంగా ముగింపు**

**కల్వకుర్తి, జులై 14 (ప్రజా జ్యోతి):**
గ్రామీణ నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలుస్తూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 71 రోజులుగా నిర్వహించిన ఉచిత ాా× కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం" వెల్దండలో విజయవంతంగా ముగిసింది.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులను అభినందించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని, కుటుంబానికి భరోసా కల్పించడంతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదవడం, శారీరక దృఢత్వం, సమయపాలన పాటించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ నిరుత్సాహపడొద్దు. ప్రతి ప్రయత్నాన్ని కొత్త అవకాశంగా తీసుకోవాలి" అని అభ్యర్థులకు సూచనలు చేశారు.గత 71 రోజులుగా శిక్షణను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ.. ఈ శిక్షణ వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో "స్కిల్ ఫ్యాక్టరీ" కార్యక్రమాలు



భవిష్యత్తులో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా ాా×, ×ు, భాషా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. "ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి" అనే లక్ష్యంతో కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు.

అభ్యర్థుల కృతజ్ఞత

శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ.. "మాలాంటి నిరుద్యోగ యువత పోలీస్ ఉద్యోగాల కలలకు బలమైన తోడ్పాటు అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచితంగా నాణ్యమైన శిక్షణ ఇచ్చి మాలో ఆత్మవిశ్వాసం నింపారు. ఈ శిక్షణ మా కలలను సాకారం చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడింది" అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వనాథ్, శంకర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, రాహుల్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి జులై 14 ( ప్రజా జ్యోతి )**
నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు వేడుకలు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు రమాకాంత్ రెడ్డి,చిత్తరి శ్రీనివాసులు, జిల్లెల సర్పంచ్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్ముల శ్రీకాంత్,ఉప సర్పంచ్ రవి, నాయకులు జహంగీర్, పడకంటి వెంకటేష్, జిల్లెల్ల మహేష్, దున్న సురేష్,శ్రీశైలం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ గణనపై పార్టీలతో తహసీల్దార్ అవగాహన సమావేశం



**చిన్నంబావి, జూలై 15 (ప్రజాజ్యోతి )**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు సవరణ సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తహసీల్దార్ కె శ్రీనివాస్ కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నంబావి మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఓటర్లు అధికంగా ఉండటంతో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి ఎన్యూమరేషన్ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వలస ఓటర్లను గుర్తించి వారి వివరాలు అందించేలా రాజకీయ పార్టీలు చొరవ చూపాలని కోరారు.ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో మాత్రమే ఓటు ఉండాలని, రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు ఉంటే ఎన్నికల చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఏడాది వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మరణించిన వారు, అర్హత లేని వారు, నకిలీ ఓటర్లు, ఇతర ప్రాంతాలు లేదా విదేశాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, ఎస్ఐఆర్ సర్వే విజయవంతానికి రాజకీయ పార్టీల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తగరం కాన్షిరాం, మాజీ సర్పంచ్.తిరుపతయ్య,బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నమారు, మద్దిలేటి, శ్రీమంతుడు, ఆంజనేయులు తదితర వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# 18 జూలై మరియు 21 నవంబర్ 2026 నా (నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ (ఎన్ఐ కేసులకు) శాశ్వత పరిష్కారం.

**నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి)**
జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో తేదీ 14.07.2026 నారాయణపేట జిల్లా గౌరవ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు గారు ఆదేశాలనుసారం లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ గారు సీనియర్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిస్ మరియు సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మరియు బ్యాంకు ఆఫీసర్స్ తో మాట్లాడుతూ.. గౌరవ జాతీయ న్యాయ సేవల అధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు, ప్రత్యేక లోక్ అదాలత్ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881లోని సెక్షన్ 138 కింద కేసుల కోసం ప్రత్యేకంగా ఒక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తోంది (చీ×ాాజు ఝుంవం ) సమావేశాలు ఈ తేదీల్లో జరుగును 18 జూలై 2026 (జూలై 3వ శనివారం) మరియు 21 నవంబర్ 2026 (నవంబర్ 3వ శనివారం) అని అన్నారు.

ప్రత్యేక లోక్ అదాలత్ ను అనగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం చెక్కు బౌన్స్ కేసుల (చీ.×., చట్టం కేసులు) పరిష్కారం కోసం సంబంధించి జిల్లా కోర్టు మరియు అన్ని జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్స్ నారాయణపేట, మక్తల్ మరియు కోస్గి ఆవరణలలో నిర్వహిస్తున్నాము అని న్యాయమూర్తి గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ న్యాయమూర్తి జిల్లాలోని అన్ని స్టేక్ హోల్డర్లు అంటే బ్యాంకులు, ఆర్థిక సంస్థల బ్రాంచ్ మేనేజర్లు ఇతర వాటాదారులతో మాట్లాడుతూ చెక్కులు బౌన్స్, ప్రామిసరీ నోట్లు, బిల్లుల వంటి ఆర్థిక పత్రాల పరిష్కారానికి సంబంధించి ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొనేలా పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్థిక సంస్థల బ్రాంచ్ మేనేజర్లు ఆదేశించారు. పట్టణంలోని ప్రముఖ ప్రదేశాలలో హోర్డింగ్‌లు మరియు బ్యానర్‌లను అతికించడం, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో, దూరదర్శన్ మొదలైన వాటి ద్వారా కూడా ప్రచారం చేస్తున్నాము అన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ – న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను వివిధ తేదీలలో న్యాయమూర్తులతో, పోలీసు అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో, కోర్టు కానిస్టేబుల్స్ తో వేరు వేరు సమావేశాలు ఏర్పాటు చేసి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి, కక్షిదారులకు లోక్ అదాలత్ వలన కలిగే మేలును మీ వంతుగా, మీ శైలిలో తెలపాలని ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ గారు కోరారు. రాజీ పడదగు కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోనెల విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాజీపడదగు 152 పెండింగ్ ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం చెక్కు బౌన్స్ కేసులను గుర్తించి (చీ.×., చట్టం) కేసులను పరిష్కరించుటకు తగినన్ని ఏర్పాటు చేసి, కక్షిదారుల సమయం వృధా కాకుండా, ఎటువంటి నిరుత్సాహానికి గురికాకుండా, వీలైనంత త్వరలో కేసు పరిష్కరించబడేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సలహాలకైనా, సందేహాలకైనా, ఏదేని న్యాయ సహాయం కోసమైనా న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల మరింత సమాచారం కోసం 15100 నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్, సీనియర్ సివిల్ జడ్జి మనోజ్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ గారు మరియు సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మరియు బ్యాంకు ఆఫీసర్స్ పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత చేరువ కావడమే లక్ష్యం: సీఐ శివశంకర్

నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి)
నారాయణపేట మండలం సింగారం గ్రామంలో త్వరలో ప్రారంభం కానున్న "మన ఊరు -- మన పోలీస్" కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పోలీస్ వాల్ ఏర్పాటు చేసి ప్రజలకు పోలీసు శాఖ అందించే సేవలు, అత్యవసర సంప్రదింపు నంబర్లు, ఫిర్యాదుల పెట్టే ద్వారా ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు మరియు సైబర్ నేరాల నుండి జాగ్రత్త మరియు ప్రజా భద్రతకు సంబంధించిన అవగాహన సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు గ్రామస్తులతో సమావేశమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ... పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, "మన ఊరు -- మన పోలీస్" కార్యక్రమం ద్వారా పోలీసు--ప్రజల మధ్య మరింత సాన్నిహిత్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రతి వీధి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అసత్య ప్రచారం చేసే లేదా చట్ట విరుద్ధమైన పోస్టులు




చేయరాదని, అలాంటి చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సోదరభావంతో జీవిస్తూ చిన్నచిన్న వివాదాలను పెద్ద సమస్యలుగా మార్చకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని, గ్రామ భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పోలీసులకు అవసరమైన సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు

కల్వకుర్తి,జూలై 14 (ప్రజా జ్యోతి):
కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు కిషోర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు రైతులను హింస ప్రేరేపించే విధంగా ఆత్మహత్యలకు ఉసిగొలిపేలా అత్యంత వివాదాస్పద మరియు ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను భారతీయ అన్యాయ సంహిత(దీపీ)20 23 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసిందిగా కోరుతూ బిఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో కరువు పరిస్థితులపై ఇలాంటి పరిస్థితులు ఏర్పాటు చేస్తుందని ఒక జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఈ కరువు సమస్య తీరాలంటే ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, తన్నీరు హరీష్ రావు, కెసిఆర్ కుటుంబ సభ్యులు రైతుల రక్తాన్ని తెలంగాణ పొలాల్లో చిందించడానికి కూడా నేను సిద్ధమే అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకులు తమ ఒంటికి బండరాయి కట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టులో చావాలి. అప్పుడే తెలంగాణ కు వీరి నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుందని బహిరంగంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అత్యున్నత బాధ్యతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి భయంకరమైన




వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ విమర్శకుల కిందకు రాదు ముమ్మాటికి నేరాన్ని హింసను ప్రేమించడమే అవుతుందని నిర్దిష్టమైన రాజకీయ ప్రత్యర్థుల రైతుల రక్తాన్ని చిందించాలని పిలుపునివ్వడం నిందితుడు ప్రజల్లో హింసలు రెచ్చగొట్టడం కాకుండా సదరు వ్యక్తుల శారీరక భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించారని ప్రజాస్వామ్య భద్రంగా పనిచేసే ప్రతిపక్ష నేతలను బండరాలతో కట్టుకొని ప్రాజెక్టులు దూకమనడం ఆత్మహత్యను ప్రేరేపించడం అవుతుందని తెలిపారు. ఇలాంటి వ్యక్తిపై కేసు నమోదు చేసి శిక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ పట్టణ అధ్యక్షులు నక్క ప్రదీప్, నీరటి మల్లేష్, ముత్యాల రమేష్, శేఖర్, పరశురాములు, వార్డు సభ్యులు నరేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా వివరాలను వేగవంతం చేయాలి

**– పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ కె. శ్రీనివాస్**

చిన్నంబావి, జూలై 15 (ప్రజాజ్యోతి )
చిన్నంబావి మండలంలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలని అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ కె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని వెలగొండ, భీమ్ల తండా, మియాపూర్, బెక్కెం గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన, తప్పులు లేకుండా పూర్తి చేయాలని బీఎల్వోలు, జీపీవోలకు సూచించారు. ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పరిశీలనలో మండల గిర్దావర్ కురుమూర్తి, సూపర్వైజర్లు, బీఎల్వోలు, జీపీవోలు, గ్రామ నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం




నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి)
అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలంగాణ ప్రాంత సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా రవీందర్రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం వివేకానంద పార్క్ వద్ద జిల్లా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రభుత్వంఏమాత్రం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. పి ఆర్ సి ప్రకటించాలని, 6డిఏ లు విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలుపరచాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేజీబీవీలకు ఎంటిఎస్ అమలుపలుచాలని, మిగతా రాష్ట్రాలలో మాదిరి డీఎస్సీ 2003 వారికి వెంటనే పాత పెన్షన్ ఇవ్వాలని,
317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, డీఎస్సీ 2008 స్పెషల్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలనిఈ ధర్నాలో డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ గారికి సంఘ సభ్యులు కలిసి వినతి పత్రం అందించారు.
ఆకర్షణీయంగా నేను సైతం ఫోటో పాయింట్
ఉపాధ్యాయ సమస్యలతో కూడిన నేను సైతం ఫోటో పాయింట్ ధర్నా స్థలం వద్ద ఏర్పాటు చేశారు. అక్కడ ఉపాధ్యాయులు ఫోటోలు దిగడానికి ఎంతో ఆసక్తికరపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకాడమీ కమిటీ కన్వీనర్ గుంపు బాలరాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, తపస్ జిల్లా నాయకులు, 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, అంబరీష్,సురేష్, నర్సింలు, రమేష్, వెంకటరాములు, రవీందర్, నగేష్,సురేష్ బాబు, వసంత్ కుమార్, బాబు రెడ్డి, రాఘవేంద్ర,సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు శివకుమార్, రాజశేఖర్ కేజీబీవీ ఉపాధ్యాయులతో పాటు
ఈ ధర్నాలో 375 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూలై 20లోపు ఎస్ ఐ ఆర్ సర్వే వివరాలు సమర్పించాలి

అడ్డాకుల, జూలై 14 (ప్రజా జ్యోతి ): అడ్డాకుల మండల పరిధిలోని కాటవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల ప్రత్యేక సర్వే కొనసాగుతోంది. గ్రామంలో మొత్తం 843 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 545 మంది తమ వివరాలను సమర్పించి సర్వే పూర్తి చేసుకున్నారు. ఇంకా 298 మంది ఓటర్లు తమ వివరాలు సమర్పించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు జూలై 20లోపు తమ పూర్తి వివరాలను సంబంధిత బీఎల్ఓ అనురాధకు అందజేయాలని సూచించారు. గడువులోగా వివరాలు సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు తప్పనిసరిగా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి. శిరీష, జి. జగదీష్ యాదవ్, బీఎల్ఓ అనురాధ, ఏఎన్ఓ టీచర్ నిర్మల, జయపాల్, మల్లేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య స్క్రీనింగ్‌ను వేగవంతం చేయాలి

## : కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఐదు మండలాల స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల సమగ్ర ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులతో పాటు మండల సమాఖ్య అధ్యక్షులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు.
ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. మహిళలకు ఆరోగ్య పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించి, వారిని స్వచ్ఛందంగా పరీక్షలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు.
మహబూబ్‌నగర్ రూరల్, భూత్‌పూర్, సి.సి.కుంట, దేవరకద్ర, హన్వాడ మండలాల్లో ప్రతిరోజూ ఎంతమంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారో మండలాల వారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కార్యక్రమ పురోగతిని రోజువారీగా పర్యవేక్షించి నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, పరీక్షల అనంతరం అవసరమైన వైద్య సేవలు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షల ఫలితాలు మహిళలకు సకాలంలో చేరేలా చూడడంతో పాటు, అవసరమైన వైద్య సలహాలు, చికిత్స, మందుల వినియోగం, తదుపరి ఫాలోఅప్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు మొబైల్ ఫోన్లకు అందని వారికి ముద్రిత ప్రతులను అందించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. రక్తపోటు, మధుమేహం, రక్తహీనత వంటి సమస్యలు గుర్తించిన మహిళలకు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. అలాగే సూచించిన మందులను మహిళలు క్రమం తప్పకుండా వినియోగిస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.
స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తూ, ఉదయపు నడక, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి మంచి అలవాట్లను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు పనిగా కాకుండా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే బాధ్యతగా భావించి అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. అమలులో ఎక్కడైనా సమన్వయ సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్‌డీవో నరసింహులు, డీఎంహెచ్‌వో డా. ఎ. శ్రీనివాసులు, ఏపీఎంలు, డీపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు జీవో నెం 06 ను అమలు చేయాలి.




**నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి)**
ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ & అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (అనుబంధం టి యు సి ఐ) ఆధ్వర్యంలో మిషన్ భగీరథ (సత్య సాయి సెగ్మెంట్) కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నారాయణపేట గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ కిరణ్ టి యూ సి ఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన వేతనాలు ఒకటో తారీకు రాకపోవడం అట్లాగే మిషన్ భగీరథ కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించకపోవడం చాలా సిగ్గుచేటు కార్మికులు నిత్యం ప్రతిరోజు గ్రామాలలో నీటి సరఫరా చేస్తున్నారు ముఖ్యమంత్రి గారు జీవో 6 ప్రకారం పెంచిన జీతాలను మాకు వర్తింపజేసి ప్రతినెల 1 తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ సత్యసాయి సెగ్మెంట్ కాంట్రాక్టర్ రాజశేఖర్ 24 నెలల పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా నిర్లక్ష్యం చేసి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన కార్మికులకు ఆశ లేపిన కానీ మిషన్ భగీరథ కార్మికులకు నిరాశగానే మిగిలిపోయింది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవో 6 అమలు కై, పెండింగ్ లో ఉన్న 24 నెలల ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపుకై, ఇన్సూరెన్స్, సకాలంలో జీతాలు బ్యాంకు ద్వారా చెల్లింపు తదితర డిమాండ్లు 15 రోజుల్లో పరిష్కరించనిచో నిరసనగా ఈనెల 29 నుంచి సమ్మెలోకి వెళ్తామని తెలియజేస్తూ ప్రగతిశీల మిషన భగీరథ కాంట్రాక్టు & అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ =వన్ర చీశీ :- ు 1/2025 (అనుబంధం టి యు సి ఐ) మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహబూబ్ నగర్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. దీని ప్రతులు జిల్లా కలెక్టర్ నారాయణపేట గారికి, మిషన్ భగీరథ సూపరింటెండ్ ఆఫ్ ఇంజనీర్ మహబూబ్నగర్ గారికి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ మహబూబ్నగర్ గారికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మహేష్, సత్యనారాయణ, రాజప్ప మునీర్, టోపీ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతి బదిలీపై వెళ్లిన బాలరాజు నుసత్కరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్

**నాగర్ కర్నూల్ : జూలై 14 (ప్రజా జ్యోతి)**
గత తొమ్మిది సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ టు సిసి గా విధులు నిర్వహించి పదోన్నతిపై మహబూబ్ నగర్ వెళ్తున్న బాలరాజు ను మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శాలువాతో సత్కరించి బాలరాజు చేసిన సేవలను కొనియాడారు.ఇకముందు కూడా మంచిగా విధులు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ ఆశీర్వదించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ ఇచ్చి ప్రశంసించారు.తదుపరి జజ గా జూనియర్ అసిస్టెంట్ రాహుల్ నియమించినట్లు ఎస్పీ తెలిపారు.కార్యక్రమంలో ఏఓ కృష్ణయ్య,ఎస్పీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# అద్దె వాహనాల బిల్లులు పెంచాలి



## -పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నగర్ కర్నూల్ : జూలై 14 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలకు గత అనేక సంవత్సరాలుగా అద్దె ప్రాతిపదికన వాహనాలను సమకూరుస్తున్న వాహన యజమానులు సమస్యల పరిష్కారం కోసంమంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ 2017 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అద్దె వాహనాల హైర్ ఛార్జీలలో ఎలాంటి పెంపు జరగకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గత తొమ్మిదిసంవత్సరాల కాలంలో డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయని,వాహనాల విడిభాగాల ధరలు, మరమ్మతుల ఖర్చులు,ఇన్సూరెన్స్ ప్రీమియం, టైర్లు,ఇంజిన్ ఆయిల్ ధరలు,డ్రైవర్ల వేతనాలు, నిర్వహణ వ్యయాలు తదితర అన్ని ఖర్చులు పలుమార్లు పెరిగినప్పటికీ,ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల బిల్లులు మాత్రం 2017 నాటి రేట్లకే పరిమితమై ఉన్నాయని,దీంతో వాహనాల నిర్వహణ భారంగా మారితీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు.
గత రెండు సంవత్సరాలుగా అద్దె వాహనాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పరిస్థితి దయనీయంగా మారి బ్యాంకు రుణాల ఈఎంఐలు,వాహనాల ఖర్చులు,ఇన్సూరెన్స్ చెల్లింపులు,పన్నులు,డ్రైవర్ల జీతాలు చెల్లింపులో
తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని,బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక మంది యజమానులు అప్పుల పాలవుతున్నారని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అద్దె వాహనాల హైర్ ఛార్జీలను ప్రస్తుతమున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్,వైస్ ప్రెసిడెంట్ శంకర్, సభ్యులు బాలరాజ్ గౌడ్,నరేందర్,సందీప్,శ్రీధర్,
రామకృష్ణ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి



గండీడ్, జూలై 14 (ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జూన్ 25 నుంచి జూలై 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప పరిగి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనదని, అందువల్ల ఈ సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) ద్వారా నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా పర్యవేక్షిస్తూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మరణించిన వారి పేర్లను తొలగించడం, వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళల పాత ఓట్లను తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను పరిశీలించి ఒక్కటే ఉంచడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం, అలాగే నకిలీ ఓ

# వేలం లేకుండా ఎండోమెంట్ భూమి కేటాయింపుపై ఆరా తీసిన తీన్మార్ మల్లన్న టీం

## శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ 32 ఎకరాల భూమి పరిరక్షణకు గ్రామస్తుల సంకల్పం త్వరలో వీపనగండ్లకు తీన్మార్ మల్లన్న రానున్నట్లు సమాచారం.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్
మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీ చెన్నకేశవస్వామి ఆలయానికి చెందిన సుమారు 32 ఎకరాల ఎండోమెంట్ భూమికి సంబంధించిన వివాదం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతున్న నేపథ్యంలో తీన్మార్ మల్లన్న టీం మంగళవారం గ్రామంలో పర్యటించి స్థానిక గ్రామస్తులతో సమావేశమైంది. ఆలయ భూమి నిర్వహణ, వినియోగం, దేవాలయ ఆదాయం, నిత్య ధూప, దీప, నైవేద్యాల నిర్వహణ తదితర అంశాలపై గ్రామస్తుల నుంచి వివరాలను సేకరించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ, ఆలయ భూమిని నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ వేలం నిర్వహించకుండా కొందరు అగ్రకుల నాయకులకు కేటాయించారని ఆరోపించారు. ఎండోమెంట్ శాఖ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేలం నిర్వహించాల్సి ఉండగా, అలాంటి ప్రక్రియను పాటించలేదని వారు టీంకు వివరించారు. అలాగే ఆలయ ఆదాయం, భూముల నిర్వహణ, దేవాలయ అభివృద్ధి వంటి అంశాల్లో పారదర్శకత లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటికీ పెత్తందారీ వ్యవస్థ కొనసాగుతోందని, సామాన్య ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా కొందరి ఆధిపత్యంలో వ్యవహారాలు సాగుతున్నాయని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కూడా వారు తెలిపారు.

ఆలయ భూమి గ్రామ ప్రజలందరి ఆస్తి అని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఆలయ భూమిపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు లేదా అనధికార ప్రవేశాలు జరగకుండా అడ్డుకుంటామని, ఈ విషయంలో ఎంతదూరమైనా పోరాటం చేస్తామని ప్రకటించారు. తమపై అక్రమ కేసులు నమోదు చేసినా భయపడబోమని, ఆలయ భూమి హక్కుల పరిరక్షణ కోసం గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమిస్తామని వెల్లడించారు. గ్రామస్తుల అభిప్రాయాలను, సమస్యలను తీన్మార్ మల్లన్న టీం సభ్యులు శ్రద్ధగా విని సంబంధిత అంశాలను నమోదు చేసుకున్నారు. ఈ సమస్యను తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్తామని, త్వరలో ఆయన స్వయంగా వీపనగండ్లకు వచ్చి శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ భూమిని పరిశీలించి గ్రామస్తులతో సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చిస్తారని టీం సభ్యులు తెలిపారు. సమావేశం ముగింపులో గ్రామస్తులు ప్రజలకు పిలుపునిస్తూ, “ఈ ఆలయ భూమి ప్రతి ఒక్కరి హక్కు. చేయి చేయి కలుపుదాం. మన భూమిని, మన దేవాలయాన్ని మనమే కాపాడుకుందాం” అంటూ ఐక్యతకు పిలుపునిచ్చారు.

# వెన్నచేడ్‌లో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను అధికారులకు అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప

**గండీడ్, జూలై 14 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, సేవారత్న అవార్డు గ్రహీత డా. వెన్న ఈశ్వరప్ప తన సొంత గ్రామమైన వెన్నచేడ్‌లోని బూత్ నంబర్--53 పరిధిలో స్వయంగా తన ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి, బీఎల్‌ఏ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)కు ఆ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా డా. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో తప్పనిసరిగా ఉండేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నివసిస్తున్న అర్హులైన యువత, మహిళలు, వృద్ధులు ఎవ్వరూ ఓటు హక్కుకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అలాగే ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డబుల్ ఓట్లు, ఇతర తప్పుడు నమోదులను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా



తొలగించి, పారదర్శకంగా జాబితా సవరణ చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయించి, వాటిని సకాలంలో స్వీకరించి ప్రతి ఓటు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు మరియు వెన్నచేడ్ పాల్గొన్నారు.


### మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత బాల్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గర మొక్కలు ఉంటే అవి ఆక్సిజన్ ఇవ్వడం ద్వారా ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. వర్షాలు కూడా బాగా పడుతాయన్నారు. మొక్కలు నాటడమే కాదు, దాని పెద్దగా అయ్యేంతవరకు శ్రద్ధగా పెంచాలని వారు కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కర్ణాకర్, వార్డ్ మెంబర్స్ కురుమయ్య, చంద్రయ్య, నరేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి బ్యూరో)**
: జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ నుంచి నిర్వహించిన వెబ్‌ఎక్స్ సమీక్ష సమావేశంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక అమలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, గ్రామ సంఘాల భవనాల నిర్మాణం, వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటడం, వాటి సంరక్షణ, కార్మికుల సమీకరణ, వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, ఇందిరమ్మ గృహాల నిర్మాణం, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమాలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, రెడ్‌క్రాస్ కార్యక్రమాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.
ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, పీడీ హౌసింగ్ ఉపేందర్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ, ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏఈలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నీటిని పొదుపుగా వాడితేనే జీవకోటికి మనుగడ

కృష్ణా మండలం జులై 14 (ప్రజా జ్యోతి) నారాయణ పేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ గ్రామంలో ఈరోజు మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో జల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ,డి పి ఓ ఎన్ వెంకట్రాములు,డి ఈ శ్రీనివాస్, ఏ ఈ సాహితి,ఎంపిడిఓ కిషోర్ కుమార్ గ్రామంలో వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి నీళ్లు గ్రామంలో ని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటిని అందించాలని వాటర్ ట్యాంక్ నెలలలో 3 సార్లు బ్లీచింగ్ పౌడర్ తో కాడగలని , వాటి నీటిని అందరు మిషన్ భగీరథ నీటి నీ త్రాగాలని, నీటిని వృథా చేయరాదాని చెప్పటం జరిగింది. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజు ఉప సర్పంచ్ జి రంగమ్మ. వార్డ్ సభ్యులు చెన్నయ్య, కె హనుమంతు కె అంజప్ప, మరియు జి పి ఓ సునీత, అంగన్వాడీ టీచర్లు జీ సునీత, కవిత, వెంకటేశ్వరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి భీం శంకర్, కావాలి రంగప్ప,గ్రామస్థులుగట్టపొల బసవరాజు, జీ వెంకటేష్,ఒలిగే రంగప్ప , బి తిరుమలేష్ పంచాయతీ కార్యదర్శి రాజు పంచాయతీ సిబ్బంది. గ్రామ మహిళలు పాల్గొన్నారు.

